https://teluguislam.net



# సిఫారసు పొందటానికి పాటించవలసిన ఆచరణాలు

**47వ అంశం:** అజాన్ తర్వాత దైవప్రవక్త (సల్లం)కు 'వసీలా' మరియు 'మఖామె మహ్మూద్' స్థానాలు లభించాలని దేవుణ్ణి కోరుకుంటే ప్రళయదినాన దైవప్రవక్త (సల్లం) సిఫారసు భాగ్యం లభిస్తుంది.

عَنْ جَابِرِ بْنِ عَبْدِ اللّٰهِ رَضِىَ اللّٰهُ عَنْهُ أَنَّ رَسُولَ اللّٰهِ ﷺ قَالَ (( مَنْ قَالَ حِينَ يَسْمَعُ النِّدَاءَ اَللّٰهُمَّ رَبَّ هٰذِهِ الدَّعْوَةِ التَّامَّةِ وَالصَّلَاةِ الْقَائِمَةِ آتِ مُحَمَّدًا الْوَسِيلَةَ وَالْفَضِيلَةَ وَابْعَثْهُ مَقَامًا مَحْمُودًا الَّذِي وَعَدْتَهُ حَلَّتْ لَهُ شَفَاعَتِي يَوْمَ الْقِيَامَةِ )) رَوَاهُ الْبُخَارِيُّ

హజ్రత్ జాబిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు: ఎవరయినా అజాన్ విన్న తరువాత-

"అల్లాహుమ్మ రబ్బ హాజిహిద్దావతిత్తామ్మహ్
వస్సలాతిల్ ఖాయిమహ్ ఆతి ముహమ్మదనిల్
వసీలత వల్ ఫజీలత వబ్అస్హు మఖామం
మహ్మూదనిల్లజీ వ అత్తహు"

దేవా! (ఏకదైవోపాసనకు సంబంధించిన)ఈ సంపూర్ణ పిలుపుకు, జరగబోయే నమాజుకు స్వామీ! నువ్వు ముహమ్మద్ (సల్లం)కు ప్రసాదిస్తానని వాగ్దానం చేసిన 'వసీలా'ను, వైశిష్ట్యాన్ని, 'మఖామె మహ్మూద్'ను ఆయనకు ప్రసాదించు.

-అని ప్రార్థిస్తే ప్రళయదినాన అతనికి నా సిఫారసు లభిస్తుంది. (బుఖారీ)★

గమనిక: 'వసీలా' అనేది స్వర్గంలో ఓ ఉన్నత స్థానం. అది దైవప్రవక్త (సల్లం)కు లభిస్తుంది. 'మఖామె మహ్మూద్'' అనేది సిఫారసు పదవి.

**48వ అంశం:** ఉదయం పదిసార్లు, సాయంత్రం పదిసార్లు చొప్పున దైవప్రవక్త (సల్లం)పై దరూద్ పంపుతూ ఉంటే ప్రళయదినాన దైవప్రవక్త (సల్లం) సిఫారసు లభిస్తుంది.

★ సహీహ్ బుఖారీ అజాన్ ప్రకరణం

https://teluguislam.net



عَنْ اَبِى الدَّرْدَاءِ رَضِىَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللهِ ﷺ مَنْ صَلّٰى عَلَىَّ حِيْنَ يُصْبِحُ عَشْرًا وَ حِيْنَ يُمْسِىْ عَشْرًا اَدْرَكَتْهُ شَفَاعَتِىْ يَوْمَ الْقِيَامَةِ )) رَوَاهُ الطَّبَرَانِىُّ (حسن)

హజ్రత్ అబూదర్దా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: ఎవరయినా ఉదయం పదిసార్లు, సాయంత్రం పదిసార్లు చొప్పున నాపై దరూద్ పంపుతూ ఉంటే, ప్రళయదినాన అతనికి నా సిఫారసు లభిస్తుంది. (తబ్రానీ-హాసన్)[1]

**49వ అంశం : రమజాన్ నెలలో ఉపవాసాలు ఉండటం వల్ల, నమాజ్ చేయటం వల్ల సిఫారసు పొందే అవకాశం ఉంది.**

గమనిక: 42వ అంశం క్రింద ప్రస్తావించబడిన హదీసు చూడండి.

**50వ అంశం : దైవం తలిస్తే ఎక్కువగా నఫిల్ ఆరాధనలు చేయటం వల్ల దైవ ప్రవక్త (సల్లం) సిఫారసు లభిస్తుంది.**

عن رَبِيعَةَ بْنِ كَعْبٍ الْأَسْلَمِيِّ رضى الله عَنْهُ قَالَ كُنْتُ أَبِيتُ مع رَسُول الله ﷺ فَأَتَيْتُهُ بِوَضُوئِهِ وَحَاجَتِهِ فَقَالَ لِي (( سَلْ )) فَقُلْتُ أَسْأَلُكَ مُرَافَقَتَكَ فِي الْجَنَّةِ قَالَ (( أَوْ غَيْرَ ذَلِكَ )) قُلْتُ هُوَ ذَاكَ قَالَ ((فَأَعِنِّي عَلَى نَفْسِكَ بِكَثْرَةِ السُّجُودِ)) رَوَاهُ مُسْلِمٌ (2)

హజ్రత్ రబీయా బిన్ కాబ్ అస్లమీ (రజి) కథనం: నేను రాత్రిపూట దైవప్రవక్త (సల్లం) దగ్గర ఉండి ఆయనకు వుజూ చేసుకోవటానికి నీళ్ళు అందివ్వటం, ఇతర అవసరమైన వస్తువులు తెచ్చివ్వటం చేసేవాణ్ణి. ఒకరోజు ఆయన నాతో, "ఏమైనా కోరుకో!" అని అన్నారు. నేను, "స్వర్గంలో నాకు మీ తోడు కావాలి" అన్నాను. "ఇంకా ఏమైనా" అని అడిగారాయన. "అది చాలు" అన్నాను నేను. "మరయితే ఎక్కువగా సజ్దాలు చేసి నాకు సహాయపడు (అంటే ఎక్కువగా నఫిల్ నమాజులు చెయ్యి. దాంతో నేను నీకు సులభంగా సిఫారసు చేయగల్గుతాను)" అని అన్నారు. (ముస్లిం)[2]

**51వ అంశం : మదీనా నగరంలో బసచేసి అక్కడ ఎదురయ్యే పరీక్షలపై సహనం వహిస్తే దైవప్రవక్త (సల్లం) సిఫారసు లభించే అవకాశం ఉంది.**

عَنْ ابْنِ عُمَرَ رضى الله عَنْهُمَا قَالَ سَمِعْتُ رسول اللهِ ﷺ يَقُولُ (( مَنْ صَبَرَ عَلَى لَأْوَائِهَا كُنْتُ لَهُ شَفِيعًا أَوْ شَهِيدًا يَوْمَ الْقِيَامَةِ )) رَوَاهُ مُسْلِمٌ (1)

---

1) అల్ బానీగారి సహీహ్ జామె ఉస్ సగీర్-2633

2) సహీహ్ ముస్లిం మిష్కాతుల్ మసాబీహ్, నమాజ్ ప్రకరణం

https://teluguislam.net



దైవప్రవక్త (సల్లం) ఇలా అంటుండగా తాను విన్నానని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) తెలియజేశారు: ఎవరయినా మదీనాలో బసచేసినప్పుడు కలిగే బాధల్ని ఓర్చుకుంటే, ప్రళయదినాన నేను అతని విశ్వాసాన్ని ధృవీకరిస్తాను లేదా అతని గురించి సిఫారసు చేస్తాను. (ముస్లిం)[1]

**52వ అంశం:** ఎక్కువగా ఖురాన్ పారాయణం చేసేవారి గురించి దివ్యఖురాన్ సిఫారసు చేస్తుంది.

عَنْ أَبِي أُمَامَةَ الْبَاهِلِيِّ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ سَمِعْتُ رَسُوْلَ اللّٰهِ يَقُوْلُ اقْرَءُوا الْقُرْآنَ فَإِنَّهُ يَأْتِي يَوْمَ الْقِيمَةِ شَفِيْعًا لِأَصْحَابِهِ . رَوَاهُ مُسْلِمٌ (2)

దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ ఉమామా బాహిలీ(రజి) తెలియజేశారు: "ఖురాన్ పారాయణం చేయండి. ప్రళయదినాన అది తనను పారాయణం చేసేవారి కొరకు సిఫారసుదారుగా వస్తుంది. (ముస్లిం)[2]

**53 వ అంశం :** సూరె ముల్క్ తనను పఠించిన వారి గురించి సిఫారసు చేస్తుంది.

గమనిక: 44వ అంశం క్రింద ప్రస్తావించబడిన హదీసు చూడండి.

**54 వ అంశం :** సూరె బఖరా, సూరె ఆలిఇమ్రాన్‌లు తమను పఠించే వారి గురించి సిఫారసు చేస్తాయి.

గమనిక: 43వ అంశం క్రింద ప్రస్తావించబడిన హదీసు చూడండి.

**55 వ అంశం :** ఎవరయినా మూడుసార్లు దేవుడ్ని స్వర్గం ప్రసాదించమని ప్రార్థిస్తే, అతని గురించి స్వర్గమే సిఫారసు చేస్తుంది.

**56 వ అంశం :** ఎవరయినా మూడుసార్లు నరకం బారి నుండి దేవుని శరణు వేడుకుంటే, అతని గురించి నరకం సిఫారసు చేస్తుంది.

గమనిక: 45,46 అంశాల క్రింద ప్రస్తావించబడిన హదీసు చూడండి.

1) సహీహ్ ముస్లిం హజ్ ప్రకరణం
2) సహీహ్ ముస్లిం ఖురాన్ మహిమోన్నతల ప్రకరణం